భారత రాష్ట్ర సమితి
# BHARAT RASHTRA SAMITHI
Office : Telangana Bhavan, Road No : 10, Banjara Hills, Hyderabad 500 034.

Date: 10/12/2024.

To
The Chairperson,
Telangana State Commission for Women,
2nd Floor, Budha Bhavan,
Ranigunj, Secunderabad – 500003.

**Subject:** Complaint regarding the brutal attack of Police Personnel on Women ASHA Workers During Peaceful Protest on 09/12/2024, ACP Shankar, CI Srinivas Chari and other Male and female Police Staff using Filthy Language (Lanjalu, Dongamundalu, Dongalanjalu) against Asha Workers and also Slapped and pulled the Saree and outraged the modesty of many female Asha Workers. Reg -

Respected Chairperson,

We are writing to urgently bring to your attention a grave incident in which the women ASHA workers were subjected to brutal and inhuman treatment and outrage the modesty of the women by the police during a peaceful protest demanding the fulfilment of a promise made by the then Congress Party before elections regarding an increase in Asha Worker's salaries.

The ASHA workers who have been serving the community for several years. Their current salary is Rs. 9750/- per month, which is insufficient for the work they do. During the election campaign, Sri A. Revanth Reddy, the then TPCC President, promised to enhance their salary to Rs. 18000/- per month. Despite repeated requests and representations to concerned authorities, the government has failed to honour this promise.

In protest of this unfulfilled promise, They organized a peaceful protest at the Commissioner Medical and Health Office, Koti. However, instead of allowing them to express their concerns peacefully, the police responded with violent and brutal actions.

On that day, ACP Shankar and CI Srinivas Chari with large number of Male police officers and less female police staff came to disperse the protest. The male police officers subjected the female ASHA workers to violent physical assault. In many instances, the female workers were

dragged across the ground, thrown into police vehicles, and beaten mercilessly.

The most disturbing part of the incident is ACP Shankar, CI Srinivas Chari and male police outraged the modest of many female Asha Workers by slapping and pulling the saree of Female Asha Workers. The police officers showed no restraint or respect for their modesty, and many of them were subjected to abuse that violated their basic human rights.

ACP Shankar, CI Srinivas Chari and male police officers used filthy language against Female Asha Workers (లంజలు, దొంగముండలు, దొంగలంజలు) (Lanjalu, Dongamundalu, Dongalanjalu) which are very disgusting.

These actions by the police are not only a violation of their rights as workers but also an outright attack on the dignity and safety of women. The brutal treatment has caused severe emotional trauma and psychological harm to the female workers involved.

The incident was captured on videos and news footage, which clearly show the extent of the violence and the complete disregard for the well-being of women. We firmly believe that these actions represent a serious violation of their rights, especially the rights of women to protest peacefully without fear of abuse or violence.

In light of this, we kindly request that the Telangana State Women's Commission to take immediate action to investigate this incident. We urge you to hold the responsible ACP Shankar, CI Srinivas Chari and other police officers accountable for their actions and take necessary measures to prevent such atrocities in the future.

**Legal Grounds for Immediate Action**

In light of the grave nature of these defamatory and sexist comments, we urge the State women commission, National Commission for Women to take this complaint seriously under the following provisions of the BNS and other relevant laws:

1. **Section 74 of BNS - Assault or criminal force to woman with intent to outrage her modesty**: Whoever assaults or uses criminal force to any woman, intending to outrage or knowing it to be likely that he will there by outrage her modesty, shall be punished with imprisonment of either description for a term which shall not be less than one year but which may extend to five years, and shall also be liable to fine.

2. **Section 79 – Word, gesture or act intended to insult the modesty of a woman:** Whoever, intending to insult the modesty of any woman, utters any words, makes any sound or gesture, or

exhibits any object in any form, intending that such word or sound shall be heard, or that such gesture or object shall be seen, by such woman, or intrudes upon the privacy of such woman, shall be punished with simple imprisonment for a term which may extend to three years, and also with fine.

Ensure that strong disciplinary measures are taken against responsible police personnel to set a precedent that such offensive behaviour will not be tolerated by those in positions of power.

We trust that the Telangana State Women's Commission, with its mandate to protect and promote the rights of women, will take urgent action to address this serious issue and provide justice to the ASHA workers who were victims of this horrific treatment.

We appreciate your commitment to upholding the dignity of women and look forward to your prompt response and action in this matter.

Yours sincerely,

1. T. Uma
(Former ZP Chairperson)

2. Susheela Reddy
(Former Regional Director, Hyderabad)

3. Arpita Reddy
(Women's Wing State Secretary)

4.

5.

6.

7.

8.

**Enclosures:**

1. Pendrive with incident videos.
2. Copies of Paper Cuttings.



కోఠి డీఎంఈ ఆఫీసు వద్ద ఆందోళన నిర్వహిస్తున్న ఆశాలు, పోలీసులు ఈడ్చిపడేయడంతో తీవ్ర గాయాలతో స్పృహకోల్పోయిన ఆశా వర్కర్

# ఆశా వర్కర్లపై పోలీసుల దాష్టీకం

## ఈడ్చుకుంటూ వ్యాన్‌లో పడేసిన వైనం.. ఆవేశంతో సీఐపై చేయి చేసుకున్న 'ఆశా'

- పోలీసుల దురుసు ప్రవర్తన
- కాలు విరగడంతో స్పృహ తప్పిన ఓ ఆశా వర్కర్
- ఐదుగురికి స్వల్ప గాయాలు
- డీఎంఈ కార్యాలయం వద్ద ఉద్రిక్త వాతావరణం

మంగళ్‌హాట్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరుతూ ఆందోళన చేపట్టిన ఆశా వర్కర్లపై పోలీసులు దారుణంగా ప్రవర్తించారు. ఏకంగా ఉన్నత స్థాయి అధికారులే రంగంలోకి దిగి, పలువురు మహిళలను ఈడ్చి వ్యాన్‌లో పడేశారు. మహిళా పోలీసులు ఉన్నా అదుపు చేయలేకపోవడం, పురుష పోలీసులు రంగంలోకి దిగడంతో ఆశా వర్కర్ల ఆందోళన ఒక్కసారిగా అదుపు తప్పింది. ఈ క్రమంలోనే ఓ సీఐపై ఆశా వర్కర్ చేయి చేసుకోవడం, మరింత ఉద్రిక్తతకు దారి తీసింది. ఆశా వర్కర్లపై పురుష పోలీసులు చేయి చేసుకోవడమే కాకుండా వస్త్రాలను లాగుతూ ఆక్రోశం ప్రదర్శించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. గతంలో ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగ భద్రత కల్పించడంతోపాటు వేతనాన్ని రూ.18వేలకు పెంచాలని కోరుతూ సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి 2 వేల మంది ఆశా వర్కర్లు కోఠిలోని డీఎంఈ కార్యాలయం వద్దకు వచ్చారు. తొలుత కార్యాలయం సమీపంలో ఆశా వర్కర్లు శాంతియుతంగా నిరసన తెలుపుతుండగా.. భారీగా పోలీసులు మోహరించారు. ఉన్నతాధికారులకు వినతి పత్రం ఇచ్చేందుకు మధ్యాహ్నం వరకు వేచి ఉన్న మహిళలు.. కోఠి ప్రధాన రహదారిపై నిరసన తెలిపేందుకు బారికేడ్లను నెట్టుకుంటూ రోడ్డుపైకి రావడంతో పోలీసులు వారిని అరెస్ట్ చేసేందుకు యత్నించారు. ఈ క్రమంలో మహిళా పోలీసులు వారిని అదుపు చేయలేకపోవడంతో పురుష పోలీసులు రంగంలోకి దిగి, దొరికిన వారిని దొరికినట్లు ఈడ్చుకెళ్లి వ్యాన్‌లోకి ఎక్కించారు. ఈ క్రమంలో రహిమాబీ(30) అనే ఆశా వర్కర్ కాలు విరిగి, తీవ్ర గాయాలతో స్పృహ కోల్పోయింది. మరో మహిళకు స్వల్ప గాయాలయ్యాయి. డీఎంఈలో ఉన్న ఆశా వర్కర్ ఒకరు ఆవేశంతో సుల్తాన్‌బజార్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసాచారి చెంప చెళ్లుమనిపించింది. దీంతో అక్కడ ఉన్న మహిళా పోలీసులతోపాటు ఏసీపీ, ఇతర పురుష కానిస్టేబుళ్లు ఆమెను కొడుతూ లాగిపడేశారు. దీంతో అక్కడ ఒక్క సారిగా ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. ఆశాలను అరెస్ట్ చేసి హైదరాబాద్‌లోని పలు పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ ఘటనలో రహిమాబీతోపాటు మొత్తం ఐదుగురికి గాయాలు కాగా, ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఏడాదిగా ప్రభుత్వానికి, మంత్రిని కలిసి హామీని నెరవేర్చాలని కోరినా కనీసం స్పందించలేదని ఆశా వర్కర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు రాజం సంతోష ఆరోపించారు.

### పరామర్శించిన బీఆర్‌ఎస్ నేతలు

ఆశావర్కర్లపై పోలీసుల వ్యవహారానికి సంబంధించిన వీడియోలు వైరల్ కావడంతో బీఆర్‌ఎస్ నేతలు మహమూద్ అలీ, సత్యవతి రాథోడ్, గంగుల కమలాకర్‌లు ఉస్మానియా ఆస్పత్రిలో రహిమాబీని పరామర్శించారు.

నమస్తే తెలంగాణ

ఒకవైపు తెలంగాణ తల్లి కొత్త విగ్రహం సంబురాలు.. మరోవైపు తెలంగాణ మహిళలపై పోలీసుల కీచకకాండ! సోమవారం ఒకేరోజు రెండు భిన్న దృశ్యాలు కనిపించాయి. మాటలకు, చేతలకు మధ్య పొంతన లేని రేవంత్ సర్కారు తీరుకు ఇవి అద్దం పట్టాయి. ఆశా కార్యకర్తలపై మగ పోలీస్ అధికారులు కర్కశంగా వ్యవహరించారు. చీరలు లాగుతూ.. ఎడాపెడా కొడుతూ దమనకాండ సాగించారు.





సోమవారం కోఠిలోని డీఎంఈ కార్యాలయం వద్ద ఆశా కార్యకర్తలతో పోలీసులు కర్కశంగా వ్యవహరించారు. వారిని బలవంతంగా డీసీఎం వ్యాన్‌లోకి ఎక్కించడంతోపాటు.. ఓ మహిళ చీరను లాగుతున్న సుల్తాన్‌బజార్ ఏసీపీ శంకర్. ఫోన్లో చిత్రీకరిస్తున్న సీఐ శ్రీనివాస్, పోలీసులు

# తెలంగాణ తల్లులపై కీచక పర్వం

## ఆశాలపై దమనకాండ

- ఆశా కార్యకర్తలపై పోలీసుల దౌర్జన్యం
- మహిళల చీరలు లాగి.. పిడిగుద్దుల వర్షం
- ఏసీపీ శంకర్, ఎస్ఐ శ్రీనివాస్ కర్కశం
- ఒకరు చెయ్యి.. మరొకరు చీరలాగిన వైనం
- స్పృహతప్పి పడినా వదలని అమానుషం
- వ్యాన్లలోకి ఎత్తి పడేసిన మగ పోలీసులు
- అధికారంలోకి రాగానే ఆశా కార్యకర్తల వేతనం 18 వేలు చేస్తామని కాంగ్రెస్ హామీ
- ఏడాది పూర్తయినా ఎటూతేల్చని సర్కార్
- వారిపైకి పోలీసులను ప్రయోగించిన ప్రభుత్వం
- వినతిపత్రం ఇచ్చేందుకు వచ్చినవారిపై దాష్టీకం
- ఉస్మానియా దవాఖానలో బాధితులకు చికిత్స
- పోలీసుల తీరుపై ఎన్‌హెచ్ఆర్సీకి ఫిర్యాదు

హైదరాబాద్/సిటీబ్యూరో/సుల్తాన్‌బజార్, డిసెంబర్ 9 (నమస్తే తెలంగాణ): వేతనాలు పెంచాలని కోఠిలోని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) కార్యాలయంలో వినతి పత్రం ఇచ్చేందుకు వచ్చిన ఆశా వర్కర్లపై పోలీసులు క్రూరంగా వ్యవహరించారు. మహిళా పోలీస్ సిబ్బంది ఉన్నప్పటికీ, ఆశా కార్యకర్తలపై మగ పోలీసులు దమనకాండ సాగించారు. చీరపట్టి లాగుతూ, ఎడాపెడా కొడుతూ, కిందపడేసి లాగుతూ బీభత్సం సృష్టించారు. ఇన్‌స్పెక్టర్‌పై ఒక మహిళ చేయిచేసుకున్నదని ఆరోపిస్తూ మరింత రెచ్చిపోయారు. అయితే, ఆ ఇన్‌స్పెక్టరే తనపై ఎలాంటి దాడి జరగలేదని చెప్తున్నా వినకుండా మగ పోలీసులు, మహిళా పోలీసులు కలిసి డీసీఎంలో ఉన్న ఆశా వర్కర్లను ఎగిరెగిరి కొడుతూ దాష్టీకాన్ని ప్రదర్శించారు. ఒకవైపు అసెంబ్లీ సమావేశాలు జరుగుతుండగానే మరోవైపు పోలీసులు మహిళలపై సాగించిన దౌర్జన్యకాండను చూసి రాష్ట్ర ప్రజలు నివ్వెరపోయారు. ఈ ఘటనలో పలువురు ఆశా కార్యకర్తలకు 10వ పేజీలో

సాక్షి

# ఆశ వర్కర్ల ఆందోళన ఉద్రిక్తం

## కోఠిలోని డీఎంహెచ్ఎస్ ఎదుట వందలాది మంది నిరసన

- రూ. 18 వేల ఫిక్స్‌డ్ జీతాల హామీని ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్
- బారికేడ్లు పెట్టి అడ్డుకోవడంపై ఆశవర్కర్ల ఆగ్రహం.. పోలీసులతో వాగ్వాదం
- అదుపులోకి తీసుకొనే క్రమంలో కొందరు పోలీసులు అసభ్యంగా ప్రవర్తించారని ఆరోపణ
- ఓ ఇన్‌స్పెక్టర్ చెంప పగలగొట్టిన ఆశవర్కర్, ఆమె కొంగులాగిన ఏసీపీ



కోఠి డీఎంహెచ్ఎస్ వద్ద ఆందోళన చేస్తున్న ఆశవర్కర్లు



సొమ్మసిల్లి పడిపోయిన ఆశవర్కర్

సుల్తాన్‌బజార్: ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం తమకు రూ. 18 వేల ఫిక్స్‌డ్ జీతాలు ఇవ్వాలనే డిమాండ్‌తో సోమవారం హైదరాబాద్ కోఠిలోని డీఎంహెచ్ఎస్ కార్యాలయం వెలుపల వందలాది మంది ఆశ వర్కర్లు ఆందోళనకు దిగారు. తమను నియంత్రించేందుకు పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేయడంతో వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బారికేడ్లను తోసుకొని ముందుకు దూసుకెళ్లారు. దీంతో ఇరుపక్షాల మధ్య తీవ్ర వాగ్వాదం, ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఈ క్రమంలో జరిగిన తోపులాటలో ఇద్దరు ఆశవర్కర్లు సొమ్మసిల్లి పడిపోయారు. అయినప్పటికీ పోలీసులు అక్కడి నుంచి 400 మందిని బలవంతంగా తరలించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా కొందరు పోలీసులు తమను దుర్భాషలాడారని.. మగ పోలీసులు అసభ్యంగా తాకారని పలువురు ఆశ వర్కర్లు ఆరోపించారు. నిరసనకారులను వ్యాన్‌లోకి ఎక్కించే క్రమంలో కొందరి కాళ్లు వెనక డోర్‌లో ఇరుక్కుపోయినా పోలీసులు డోర్ మూసేయడంతో వారు బాధతో విలవిల్లాడారు. బాధను తాళలేక ఓ ఆశవర్కర్ సుల్తాన్‌బజార్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసాచారిపై చేయిచేసుకుంది. దీంతో ఇతర పోలీసులు ఆమెపై దాడికి పాల్పడ్డారు. సుల్తాన్‌బజార్ ఏసీపీ శంకర్ ఏకంగా ఆమె చీర కొంగుపట్టి లాగారు. అనంతరం నిరసనకారులందరినీ తిరుమలగిరి, బండ్లగూడ, కంచన్‌బాగ్, కార్ఖానా పోలీస్‌స్టేషన్లకు తరలించారు. ఆపై సొమ్మసిల్లిన ఇద్దరు ఆశవర్కర్లను ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం సంతోష అనే ఆశవర్కర్ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని ఉస్మానియా వైద్యులు పేర్కొన్నారు.

**ఏసీపీ, సీఐ క్షమాపణ చెప్పాల్సిందే: ఆశ వర్కర్లు**

తమపట్ల అసభ్యంగా ప్రవర్తించి నోరు పారేసుకున్న సుల్తాన్‌బజార్ ఏసీపీ శంకర్, ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసాచారి క్షమాపణలు చెప్పాల్సిందేనని ఆశవర్కర్లు డిమాండ్ చేశారు. పోలీసులు తమకు క్షమాపణ లు చెప్పకుంటే పరిస్థితి వేరేలా ఉంటుందని హెచ్చరించారు. పోలీసులు అసభ్యంగా దూషించడం, తాకడం వల్లే ఆశవర్కర్లు ఆగ్రహానికి గురయ్యారని బీఆర్ఎస్ నేత రాంబాబు ఆరోపించారు.

**మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు**

ఆశవర్కర్లతో అసభ్యంగా ప్రవర్తించి భౌతిక దాడి చేసిన సుల్తాన్‌బజార్ ఏసీపీ శంకర్, సీఐ శ్రీనివాసాచారిపై జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు ప్రముఖ న్యాయవాది రామారావు ఇమ్మనేని ఫిర్యాదు చేశారు. పరిధి దాటి ప్రవర్తించిన పోలీసు అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. పోలీసులు అధికార కాంగ్రెస్ పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.

Estd. 1938
ఆంధ్రప్రభ
www.prabhanews.com
Journalism first!

# ఆశా వర్కర్ల ఆందోళన.. ఉద్రిక్తం

- మొదట డీఎంఈ కార్యాలయం ఎదుట నిరసన
- రూ.18 వేలు స్థిరవేతనం ఇవ్వాలని డిమాండ్
- తర్వాత అసెంబ్లీ ముట్టడికి యత్నం
- అడ్డుకున్న పోలీసులు.. తోపులాట
- అపస్మారక స్థితిలోకి ఇద్దరు.. ఒకరి పరిస్థితి విషమం
- సీఐపై చేయి చేసుకున్న కార్యకర్త
- వర్కర్లపై దాడిని ఖండించిన బీఆర్ఎస్, బీజేపీ
- ఎన్‌హెచ్ఆర్‌సీకి ఫిర్యాదు

5



ఆంధ్రప్రభ
Estd. 1938
www.prabhanews.com Journalism first!

# ఆశా వర్కర్ల ఆందోళన..
# ఉద్రిక్తం

**●మొదట డీఎంఈ కార్యాలయం ఎదుట నిరసన ●రూ.18 వేలు స్థిరవేతనం ఇవ్వాలని డిమాండ్ ●తర్వాత అసెంబ్లీ ముట్టడికి యత్నం ●అడ్డుకున్న పోలీసులు.. తోపులాట ●అపస్మారక స్థితిలోకి ఇద్దరు ●ఒకరి పరిస్థితి విషమం ●సీఐపై చేయిచేసుకున్న కార్యకర్త ●వర్కర్లపై దాడిని ఖండించిన బీఆర్ఎస్, బీజేపీ ●ఎన్‌హెచ్ఆర్సీకి ఫిర్యాదు**



**హైదరాబాద్ ,ఆంధ్రప్రభ** :డిమాండ్ల సాధనకు ఆశా వర్కర్లు చేపట్టిన నిరసన తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. ఇచ్చిన హామీ మేరకు రూ.18వేల స్థిరమైన జీతం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సోమవారం కోఠి డీఎంఈ కార్యాలయం ముందు ఆశా వర్కర్లు ఆందోళనకు దిగారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం అసెంబ్లీ ముట్టడికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఈక్రమంలో పోలీసులు నచ్చజెప్పడానికి ప్రయత్నించగా వారితో ఆశా కార్యకర్తలు వాదనకు దిగారు. ఏసీపీ శంకర్‌ను చుట్టుముట్టారు. పరిస్థితుల అదుపు తప్పడంతో పోలీసులు ఆశా వర్కర్లను అరెస్ట్ చేశారు. ఈ క్రమంలో పోలీసులకు ఆంధోళనకారులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ క్రమంలో సుల్తాన్ బజార్ సీఐపై ఓ ఆశావర్కర్ చేయి చేసుకోవడంతో తీవ్ర ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఆశావర్కర్లను పోలీసులు వ్యానులోకి ఆ అధికారి చెంపపై ఓ మహిళ కొట్టిన సన్నివేశం హాట్ టాపిక్‌గా మారింది. అరెస్టు చేసే క్రమంలో జరిగిన తోపులాటలో ఇద్దరు ఆశావర్కర్లు సొమ్మసిల్లి పడిపోయారు. వెంటనే వారిని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. వీరిలో సంతోష అనే ఆశావర్కర్ పరిస్థితి విషమంగా ఉంది.

### పోలీసుల తీరు దారుణం

తాము శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తుంటే, పోలీసులు దాడులకు పాల్పడ్డారని ఆశా వర్కర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. సొమ్మసిల్లి పడిపోయిన ఇద్దరు ఆశా వర్కర్లు ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని పేర్కొన్నారు. ఆశా వర్కర్ స్పృహ తప్పి పడిపోయింది అని చెప్పినా వినకుండా పోలీసులు లాగి పడేశారని కన్నీరు పెట్టుకున్నారు. మహిళలమని చూడకుండా పోలీసులతో కొట్టించారని ఆశా వర్కర్లు ప్రభు త్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు తమను రోడ్డుపైకి లాగారని ఆవేదన వ్యక్తం చేశారు. దౌర్జన్యంగా వ్యానులో ఎత్తేశారని పేర్కొన్నారు. తమ పట్ల అసభ్యంగా ప్రవర్తించి, నోరు పారేసు కున్న సుల్తాన్ బజార్ ఏసీపీ శంకర్, సీఐ శ్రీని వాసాచారి తమకు క్షమాపణలు చెప్పాల్సిందేనని ఆశా వర్కర్లు డిమాండ్ చేశారు. ఓ ఆశా వర్కర్ స్పృహతప్పి పోయిందని చెప్పినా కూడా పట్టించుకోకుండా, గంట సేపు ఆసుపత్రికి తీసుకెళ్ళకుండా నగరంలో తిప్పారని మండిపడ్డారు. మరో ఆశా వర్కర్ కూడా తనకు ఆరోగ్యం బాగా లేదని చెప్పినా కూడా పోలీసులు మాట వినలేదని మండి పడ్డారు. వ్యానులో కుక్కల్లా తిప్పారని, ప్రాణాపాయ స్థితిలో ఉన్నా ఆసుపత్రికి తీసుకెళ్ళలేదని మండిపడ్డారు. మా ఆశా వర్కర్‌కు ఏమైనా అయితే పరిస్థితి చాలా తీవ్రంగా ఉంటుంది. ఎస్ఐ శ్రీనివాస్ చారి మా ఆశా వర్కర్‌ను దారుణంగా తిట్టాడు. మహిళల పట్ల పోలీసులు ప్రవర్తించే తీరు ఇదేనా అని ప్రశ్నించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చెయ్యాలని,తమపట్ల అసభ్యంగా ప్రవర్తించిన పోలీసు అధికారులు వెంటనే క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో తమ సత్తా ఏంటో ప్రభుత్వానికి చూపిస్తామని హెచ్చరించారు.

### పోలీసులపై ఎన్ హెచ్ఆర్సీకి ఫిర్యాదు

కోఠిలోని డీఎంఈ కార్యాలయం వద్ద ఆశా వర్కర్లపై పోలీసులు అసభ్యకరంగా ప్రవర్తించారంటూ జాతీయ మానవ హక్కుల కమిషన్‌కి సోమవారం ఫిర్యాదు అందింది. సుల్తాన్ బజార్ ఏసీపీ కె.శంకర్, సీఐ శ్రీనివాస్‌చారిలపై ఎన్‌హెచ్ఆర్సీకి ప్రముఖ న్యాయవాది ఇమ్మనేని రామారావు ఫిర్యాదు చేశారు. .ఈ ఘటనకు బాధ్యులైన ఏసీపీ శంకర్, సీఐ శ్రీనివాస్‌లపె చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

### పోలీసులను ఉసిగొల్పింది ప్రభుత్వమే
### పల్లా రాజేశ్వర్ రెడ్డి



**హైదరాబాద్, ఆంధ్రప్రభ:** తమ హక్కులపై పోరాడుతున్న ఆశా వర్కర్ల మీదికి పోలీసులను ఉసి గొల్పిం ది రాష్ట్ర ప్రభుత్వ మేనని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆరోపించారు. సోమ వారం తెలంగాణ భవన్లో ఏర్పాటు చేసిన సమా వేశంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఓ వైపు తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేస్తూ.. మరోవైపు తల్లుల వంటి మహిళలను సీఎం రేవంత్ రెడ్డి అరెస్ట్ చేయించారని విచారం వ్యక్తం చేశారు. జీతాలు పెంచా లని ఆందోళన చేస్తున్న ఆశా కార్యకర్తలను..తాము చేయించిన పనులకు బిల్లులు చేయించాలని ఆందో ళన చేస్తున్న సర్పంచ్ లను ప్రభు త్వం పట్టిం చుకోకుండా ఉత్సవాలు చేసు కోవడం దా రుణం అన్నారు.

ఈనాడు
epaper.eenadu.net





కోఠి డీఎంహెచ్ఎస్ ప్రవేశద్వారం వద్ద బైఠాయించి ఆందోళన చేస్తున్న ఆశావర్కర్లు ★ సొమ్మసిల్లి పడిపోయిన ఆశావర్కర్‌కు సపర్యలు చేస్తున్న సహచరులు

# ఆశా వర్కర్ల ఆందోళన ఉద్రిక్తం

- స్థిర వేతనం రూ.18 వేలు చెల్లించాలంటూ నిరసన
- బలవంతంగా తరలించిన పోలీసులు

సుల్తాన్‌బజార్, ఉస్మానియా ఆసుపత్రి, న్యూస్‌టుడే: కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఆశ వర్కర్లకు స్థిర వేతనం రూ.18 వేలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ గ్రామీణ ఆరోగ్య కార్యకర్తల సంఘం (టీఆర్‌టీయూ అనుబంధం) ఆధ్వర్యంలో సోమవారం జరిగిన ఆందోళనలు ఉద్రిక్తతకు దారితీశాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఆశావర్కర్లు హైదరాబాద్ కోఠిలోని కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయం వద్ద ఆందోళన చేసేందుకు వచ్చారు. సమాచారం అందుకున్న పోలీసులు సుల్తాన్‌బజార్ ఏసీపీ శంకర్ ఆధ్వర్యంలో అక్కడికి చేరుకుని టీఆర్‌టీయూ నేతలు, ఆశావర్కర్లను డీఎంహెచ్ఎస్ ప్రవేశద్వారం వద్దనే అడ్డుకున్నారు. దాంతో వారు అక్కడే రోడ్డుపై బైఠాయించి ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. ఎవరికీ ఇబ్బంది లేకుండా క్యాంపస్ ఆవరణలో నిరసన తెలపాలని, ప్రతినిధి బృందం వస్తే అధికారులకు తీసుకువెళ్తామని ఏసీపీ విజ్ఞప్తి చేసినా వినిపించుకోలేదు. కమిషనర్ వచ్చే వరకు ఇక్కడ్నుంచి కదిలేది లేదంటూ నినాదాలు చేస్తూ నిరసన కొనసాగించారు. దాంతో టీఆర్‌టీయూ నేతలను అదుపులోకి తీసుకునేందుకు పోలీసులు ప్రయత్నించడం, ఆశావర్కర్లు అడ్డుకోవడం ఉద్రిక్తతకు దారితీసింది. వాగ్వాదాలు, తోపులాటలు మధ్యనే పోలీసులు ఆశావర్కర్లను అదుపులోకి తీసుకుని నగరంలోని పలు పోలీస్‌స్టేషన్లకు తరలించారు. ఈ క్రమంలో ఓ ఆశావర్కర్ ఓ ఇన్‌స్పెక్టర్‌పై చేయి చేసుకోవడం ఉద్రిక్తతను పెంచింది. తోపులాటలు జరిగే క్రమంలో స్పృహ తప్పి పడిపోయిన సంఘం నాయకురాలు రహీంబీను పోలీసులు ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న రహీంబీని మాజీ మంత్రులు మహమూద్ అలీ, గంగుల కమలాకర్, సత్యవతి రాథోడ్ పరామర్శించారు. ఆశా కార్యకర్తలపై దాడి దారుణమని మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి విమర్శించారు.

Date : 10/12/2024 EditionName : TELANGANA PageNo :